
AKHANDA BHOOMI
అఖండ భూమి
సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, నియోజకవర్గం ఇన్చార్జీలు,మండల విలేకరులు కావలెను.
జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్తవారికి అవకాశం కలదు.
మరిన్ని వివరాలకు వెంటనే సంప్రదించండి.

యం. ఈశ్వరయ్య గారు
ఇట్లు
అఖండ భూమి
చీఫ్ ఎడిటర్
కర్నూలు జిల్లా,
ఆంధ్రప్రదేశ్
సెల్: 9441626873,, 8333857773

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




సంపు టి : 02, సంచిక : 236 కర్నూలు : చీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్ : 9441626873, 8333857773, శనివారం సెప్టెంబర్ 07-10-2024 పేజీలు : 8, వెల : 2/-

Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, gunturu, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,

## కాంగ్రెస్‌లో చేరిన

### రెజ్లర్లు వినేష్ ఫొగట్, పునియా..



ఢిల్లీ:

## నేటి నుంచి ఏపీలో మద్యం దుకాణాలు బంద్!



## 'జల సంచయ్ జన్ భాగీదారి'

### ప్రారంభించిన ప్రధాని



ఢిల్లీ

భారత ప్రధాని నరేంద్రమోడీ జల సంచయ్ జన్ భాగీదారి కార్యక్రమాన్ని శుక్రవారం గుజరాత్‌లో అధికారికంగా ప్రారంభించారు. అనంతరం మోడీ మాట్లాడుతూ.. నీటిని నిల్వచేయడం ప్రభుత్వ ప్రధాన విధానమే కాకుండా పుణ్య కార్యమని అన్నారు.

ఇందులో ఉదారత, బాధ్యత ఉందని గుర్తుచేశారు. భవిష్యత్ తరాలు మన విలువను గుర్తించాలంటే జల సంరక్షణే మనందరి మొదటి ధ్యేయం కావాలని స్పష్టంచేశారు.

గుజరాత్‌లో జల్ సంచయ్ జన్ భాగీదారి మిషన్‌ను వర్చువల్‌గా ప్రారంభించాక ఆయన పై వ్యాఖ్యలు చేశారు. నీటి సంరక్షణ ద్వారా భద్రతను పెంచేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోడీ తన సోషల్

## ముంపు గ్రామాల్లో సహాయకచర్యలు..

### సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు!





విజయవాడ

విజయవాడలోని ముంపు గ్రామాల్లో కొనసాగుతున్న సహాయక చర్యలపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. గత ఆరు రోజులుగా విజయవాడలోనే ఉంటున్న సీఎం..

కలెక్టరేట్ లో మంత్రులు, అధికారులతో సమావేశమయ్యారు.వరద ప్రాంతాల్లో పారిశుధ్య పనుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫైరింజన్లతో రోడ్లు, కాలనీలు, ఇళ్లలో త్వరగా క్లీనింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గండ్లు పూడ్చివేత పనుల పురోగతిపై సీఎం ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో భారత ఆర్మీ ఇంజినీరింగ్ టాస్క్ ఫోర్స్ విభాగం పనితీరును అడిగి తెలుసుకున్నారు. బుడమేర కాలువకు పడిన మూడో గండిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కరెంట్ సరఫరా, టెలిఫోన్ సిగ్నల్స్ పునరుద్ధరణ, ట్యాంకర్లతో తాగునీటి సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిత్యావసరాల పంపిణీపైనా ఆరా తీసినట్లు తెలుస్తోంది. వాహనాలు, ఇళ్లల్లో ఎలక్ట్రానిక్ వస్తువులు దెబ్బతిన్న నేపథ్యంలో టెక్నిషియన్లు పిలిపించి రిపేర్లు చేయించాలని ఆదేశించారు.

## ఏపీలో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్

విజయవాడ/గుంటూరు





## అనన్యను చూసి నేర్చుకోండి - డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

విజయవాడ



భారీ వర్షాలు, వరదలతో తెలుగు రాష్ట్రాలలో జనజీవనం అస్తవ్యస్తమైపోయింది. వర్ష బీభత్సం వల్ల చాలా ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. మరీ ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లోని విజయవాడ, ఖమ్మం జిల్లాలు పూర్తిగా నీటమునిగాయి.

కనీసం తాగడానికి నీరు కూడా దొరకని దుస్థితి

## ఖమ్మంలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఏరియల్ సర్వే..

తెలంగాణ

తెలంగాణలో ఇటీవల భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. ఈ వర్షాలకు ఖమ్మం జిల్లాలో భారీ నష్టం సంబంధించింది. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా పాలేరు వద్ద కేంద్ర మంత్రులు వర్షం నష్టాన్ని పై అంచనా వేసేందుకు ఫోటో యాక్టివేషన్ ని తిలకించనున్నారు. కేంద్రమంత్రులు శివ రాజ్ సింగ్ చౌహాన్, బండి సంజయ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిరలో, ఖమ్మంలో ఏరియల్ సర్వే ద్వారా వరద నష్టం ను పరిశీలించారు.



## ఆధార్ కార్డు పై లడ్డు ప్రసాదాల జారి ప్రారంభించాం : ఈఓ శ్యామలరావు

తిరుమల



తిరుమల లడ్డు ప్రసాదాలను భక్తులకు పారదర్శకంగా అందించేందుకు దర్శనం చేసుకోని భక్తులకు ఆధార్ కార్డు పై లడ్డు ప్రసాదాల జారి ప్రారంభించామని తెలిపారు ఈఓ శ్యామలరావు. దర్శనానికి వెళ్ళిన భక్తులుకు కోరినన్ని లడ్డులు అందజేస్తామని తెలిపారు. న్యాణమైన నెయ్యి కోనుగోలు కోసం టెండర్ నిబంధనలతో మార్పు తీసుకువచ్చామని వెల్లడించారు. నెయ్యి నాణ్యత పరిశీలనకు నేషనల్ డైరి బోర్డు టీటీడీ కి 80 లక్షల రూపాయలు

## బండి సంజయ్‌కే సారథ్య బాధ్యతలు..?

### త్వరలో ప్రకటించనున్న అధిష్టానం



తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష రేసులో రోజుకో పేరు తెరమీదికి వస్తోంది. పాత, కొత్త అనే తేడా లేకుండా అందరి పేర్లూ వినిపిస్తున్నాయి. లోక్‌సభకు ఎన్నికైన 8 మంది ఎంపీలు రేసులో ఉన్నట్లు చర్చలు జరుగుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాతనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి

## బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర నిధులను పక్కదారి పట్టించింది - కేంద్రమంత్రి

తెలంగాణ

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఖమ్మం జిల్లాలో భారీ ఎత్తున నష్టం సంభవించింది. ఈ నేపథ్యంలో వర్షాల వల్ల ఏర్పడ్డ నష్టాన్ని అంచనా వేసేందుకు వరద ప్రభావిత ప్రాంతాలలో శుక్రవారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి పర్యటించారు.మున్నేరు ఉధృతికి ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాలు నీటమునిగాయి. ఈ క్రమంలో ఖమ్మం జిల్లాలోని



# ఏపీలో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్

ఏపీలో కురిసిన భారీ వర్షాలకు విజయవాడ, గుంటూరు జిల్లాల్లో భారీగా ఆస్తి,పంట నష్టం సంభవించిన విషయం తెలిసిందే. కృష్ణా నది ఉగ్రరూపం దాల్చడంతో బుడమేరు వాగు కాలువకు గండ్లు పడ్డాయి. దీంతో వరద ఉధృతి పెరిగి లోతట్టు ప్రాంతాలు మొత్తం జలమయం అయ్యాయి. ఇప్పటికే ముంపు ప్రాంతాలను సీఎం చంద్రబాబు, అధికారులు పరిశీలించి జరిగిన నష్టంపై ఓ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. అయితే, ఏపీని ఆర్థికంగా ఆదుకోవాలని సీఎం చంద్రబాబు కేంద్రాన్ని కోరడంతో కేంద్ర బృందాలు ఏపీలో జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి రాష్ట్రానికి విచ్చేశారు. తాజాగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ సైతం ఏపీలో పర్యటిస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలను ఆయన పరిశీలిస్తుండగా.. ఏపీ అధికారులు జరిగిన నష్టాన్ని కేంద్ర మంత్రికి వివరిస్తున్నారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కేంద్రమంత్రి.. నష్టం తీవ్రతను రైతులను అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన అందరికీ న్యాయం చేస్తామని కేంద్రమంత్రి రైతులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరీశ్వరి తదితరులు ఉన్నారు.

# ఖమ్మంలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఏరియల్ సర్వే..

అలాగే పాలేరులో వర్షం, వరద వల్ల జరిగిన నష్టాన్ని రైతులతో అడిగి తెలుసుకోనున్నారు. అయితే కొద్ది సేపటి క్రితం భారీ వర్షం రావడంతో పాలేరు ట్యాంక్ బండపై ఏర్పాటు చేసిన టెంట్లు, ఫోటో ఎగ్జిబిషన్ మొత్తం కూలిపోయాయి. దీంతో కార్యక్రమాన్ని పాలేరు నవోదయ ఆడిటోరియంలో అధికారులు ఏర్పాటు చేశారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో కలిసి నేరుగా రాష్ట్ర సచివాలయానికి చేరుకోనున్నారు కేంద్రమంత్రి, డిప్యూటీ సీఎం. సచివాలయంలో వరద నష్టంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఉన్నతాధికారులతో సమీక్షించనున్నారు. వరద నష్టంపై కేంద్ర మంత్రి హెూదాలో సీఎంతో కలిసి తొలిసారి మీటింగ్ లో పాల్గొననున్నారు. సచివాలయంలో మీటింగ్ అనంతరం శివరాజ్ సింగ్ తో కలిసి బండి సంజయ్ బేగంపేటకు చేరుకోనున్నారు. బేగంపేట నుండి ప్రత్యేక విమానంలో శివరాజ్ సింగ్ చౌహాన్ భోపాల్ వెళ్లనున్నట్లు సమాచారం.

# కాంగ్రెస్‌లో చేరిన

## రెజ్లర్లు వినేష్ ఫొగట్, పునియా..

పారిస్ ఒలింపిక్స్ 2024లో అనర్హత వేటుకు గురైన భారత మహిళా రెజ్లర్ వినేష్ ఫొగట్.. సంచలనాలకు తెర తీశారు. రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతోన్నారని గత కొద్ది రోజులుగా వార్తలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెజ్లింగ్ రింగ్ నుంచి ఎన్నికల బరిలో దిగబోతోన్నారు. సహచర రెజ్లర్ బజరంగ్ పునియాతో కలిసి రాజకీయాల్లో అరంగేట్రం చేయనున్నారు. తాజాగా వీరు కాంగ్రెస్ పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ను కలిశారు వినేష్ ఫొగట్, భజరంగ్ పునియా. మరోవైపు రెజ్లర్ వినేష్ ఫొగట్ రైల్వేలో తన ఉద్యోగానికి కూడా రాజీనామా చేశారు. రెండు రోజుల క్రితం రాహుల్ గాంధీని కలిసారు. కాంగ్రెస్ లో చేరి హర్యానా ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. ఇక ఇటీవలే ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల 50 కేజీల రెజ్లింగ్ విభాగంలో వినేష్ ఫొగట్ ఫైనల్స్ వరకు దూసుకెళ్లిన విషయం తెలిసిందే. తుదిపోరులో అమెరికాకు చెందిన రెజ్లర్ సారా హిండెబ్రాండ్‌ను ఢీ కొట్టాల్సి ఉండగా.. బౌట్ ఆరంభానికి కొన్ని గంటల ముందు డిస్ క్వాలిఫై అయ్యారు. 100 గ్రాముల అధిక బరువు కారణంగా ఫొగట్ అనర్హత వేటుకు గురయ్యారు. ఫలితంగా ఒక్క పతకం కూడా దక్కించుకోలేకపోయారు.

# నేటి నుంచి ఏపీలో మద్యం దుకాణాలు బంద్!

అమరావతి

ఏపీలో నేటి నుంచి వైన్ షాపులు బంద్ కానున్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారని సమాచారం అందుతోంది.

కొత్త పాలసీతో తమ ఉద్యోగాలు పోయే పరిస్థితి ఉందని ఆందోళన చెందుతున్నారు వైన్స్ లో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు. తమ ఉద్యోగాల విషయంలో చంద్రబాబు పునరాలోచించాలంటున్నారు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉ ద్యోగులు. దింతో ఏపీలో రేపటి నుంచి వైన్ షాపులు బంద్ కానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే అక్టోబర్ ఒకటో తేదీ నుంచి%ౌ% కొత్త పాలసీని అమలు చేసేలా ఏపీ ప్రభుత్వం కనిపించడం లేదని సమాచారం. మళ్లీ పాత పద్ధతిలోనే మద్యం దుకాణాలను చంద్రబాబు సర్కార్ నడపనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే అలా నడిపితే%ౌ% ప్రస్తుతం మద్యం దుకాణాలలో పనిచేస్తున్న సూపర్వైజర్లు అలాగే సేల్స్ మాన్ల ఉద్యోగాలకు భద్రత ఉంటుంది. దీంతో తమ బంద్ ప్రకటనను వెనక్కి ఉద్యోగులు తీసుకుంటారని చంద్రబాబు సర్కార్ ఆలోచన చేస్తోంది.

# ‘జల సంచయ్ జన్ భాగీదారి’

## ప్రారంభించిన ప్రధాని

మీడియా అకౌంట్ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని దేశంలో నీటిని పొదుపు చేయాలనే ఉద్దేశంతో ప్రధాని మోడీ జల్ సంచయ్ జన్ భాగీదారి మిషన్‌ను ప్రారంభించినట్లు పీఎంవో వర్గాలు వెల్లడించాయి.

# ఆధార్ కార్డు పై లడ్డు ప్రసాదాల జారి

విలువ చేసే పరికరాలను విరాళంగా అందిస్తున్నారు. అలిపిరి నడక మార్గంలో భక్తులకు టోకేన్లు జారి పున:రుద్దరణ చేస్తామని వివరించారు. సర్వదర్శనం భక్తులుకు వారానికి 1.63 లక్షల టోకేన్లు జారి చేస్తున్నాం. అన్న, ప్రసాదాల తయారిలో వినియోగిస్తున్న సేంద్రియ వ్యవసాయ పదార్దాల వినియోగం పై కమిటిని నియమించాం. టీటీడీ లో ఆధార్ వినియోగం పై కేంద్రం నుంచి అనుమతులు లభించాయి. త్వరలోనే నోటిఫికేషన్ వెలుపడుతుంది. తిరుమల, టీటీడీలో ఏఇ పోస్టుల నియామకానికి సంభంధించిన ప్రకియ బ్రహ్మోత్సవాలు తరువాత ప్రారంభిస్తామని ఈఓ శ్యామలరావు తెలిపారు.

# అనన్యను చూసి నేర్చుకోండి - డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

నెలకొంది. ఈ నేపథ్యంలో వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వంతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ముందుకు వచ్చారు. ముఖ్యంగా తెలుగు సినిమా ఇండస్ట్రీ హీరోలు, నిర్మాతలు, ముఖ్యమంత్రుల సహాయనిధికి భారీగా విరాళాలు అందజేశారు. అయితే సినీ పరిశ్రమ నుంచి హీరోయిన్లలో విరాళాలు ఇచ్చింది అనన్య ఒక్కతేనని చెప్పుకోవాలి. ఈ నేపథ్యంలో ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. పెద్ద పెద్ద సినిమాలలో అవకాశాలు రాకపోయినా, స్టార్ హీరోయిన్ హెూదా లేకపోయినా అనన్య నాగళ్ళ వరద బాధితుల కోసం ఐదు లక్షల సాయం ప్రకటించింది. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వానికి విరాళం ఇవ్వడం పట్ల ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. వరద బాధితులను ఆదుకోవడం కోసం ప్రభుత్వానికి తన వంతు సహాయం చేసిన అనన్య నాగళ్లకు పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ” ఆంధ్రప్రదేశ్ లో వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 2.5 లక్షల విరాళం ప్రకటించిన వర్తమాన నటి, కుమారి అనన్య నాగళ్ల గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సహాయ కార్యక్రమాలకు మీ చేయూత బలాన్ని ఇస్తుంది” అని ట్వీట్ చేశారు. ఇందుకు బదులుగా అనన్య నాగళ్ళ “థాంక్యూ సో మచ్ సార్, మీరు నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం” అంటూ బదులిచ్చింది.

# బండి సంజయ్‌కే సారథ్య బాధ్యతలు..?

## త్వరలో ప్రకటించనున్న అధిష్టానం

మార్పు ఉంటుందని అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అధ్యక్ష పదవిని ఆశిస్తున్న నేతలు అధిష్టానాన్ని కలిసి తమను ఎంపిక చేయడం ద్వారా రాష్ట్రానికి, పార్టీకి ఎలాంటి లాభాలు చేకూరుతాయి అనే అంశాలను హైకమాండ్ కు వివరించారు.

అయితే అధ్యక్షుడి ఎంపిక విషయంలో ఏకాభిప్రాయం కోసం బీజేపీ హైకమాండ్ ప్రయత్నం చేయడం సర్వ సాధారణం. తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపికలో మాత్రం నేతలు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఏ ఒక్క నేత పేరు చెప్పినా వారిని రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించేందుకు ఏకాభిప్రాయం రావడం లేదు. దీంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక అధిష్టానానికి టాస్క్‌గా మారింది.

ఇదిలా ఉంటే%ౌ%కేంద్రమంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కు మళ్లీ పార్టీ బాధ్యతలు ఇవ్వబోతున్నారనే టాక్ నడుస్తోంది. ఎన్నికలకు ముందు ఆయన్ను తప్పించి తప్పు చేశామన్న భావనలో కేంద్ర నాయకత్వం ఉన్నట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా కిషన్ రెడ్డి అధ్యక్షుడిగా ఉన్నా%ౌ% ఆయన కేంద్రమంత్రి పదవిలో ఫుల్ టైం వర్కర్‌గా మారిపోయారు. దీంతో రాష్ట్ర పార్టీ పెద్దగా ఎలాంటి కార్యక్రమాలు తీసుకోవటం లేదు. నిజానికి ఎన్నికలకు ముందు బండి సంజయ్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పార్టీకి మంచి మైలేజ్ వచ్చినా%ౌ%ఉన్నట్టుండి ఆయన్ను తప్పించారు.

ఆ ప్రభావం అసెంబ్లీ ఎన్నికల్లో స్పష్టంగా కనపించింది. ఆ తర్వాత ఎంపీ ఎన్నికలు కూడా అలా అలా గడిచిపోయాయి. ఏ క్షణంలోనైనా కిషన్ రెడ్డిని అధ్యక్ష బాధ్యతల నుండి తప్పిస్తారన్నది పార్టీలో అందరికీ తెలిసిన విషయమే. ఆయన్ను తప్పిస్తే ఈటలకు ఛాన్స్ ఉంటుంది అని అంతా అనుకుంటున్న సమయంలో బండి సంజయ్ మళ్లీ యాక్టివ్ కావటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

కేంద్రమంత్రిగాఉన్న కిషన్‌రెడ్డి తెలంగాణ పార్టీ చీఫ్‌గా ఎక్కడా కనిపించడం లేదు.కనీసం రేవంత్ సర్కారు నిర్ణయాలపై ఎలాంటి కామెంట్లు చేయడం లేదు.లోక్‌సభలో ప్రాతినిథ్యం వహిస్తున్న 8 మంది ఎంపీలు సైతం రాష్ట్ర రాజకీయాలపై అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అప్పుడప్పుడూ పొలిటికల్‌గా కామెంట్లు విసురుతున్నారు. కానీ కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ మాత్రం ఈ మధ్య రాష్ట్ర వ్యవహారాల్లో చురుగ్గా ఉంటున్నారు.

ఖమ్మం వరదల విషయంలోనూ పార్టీ తరపున ఆయన పర్యటనకు రెడీ అయ్యారు.రాష్ట్రంలో బండి సంజయ్ మళ్ళీ స్పీడ్ పెంచటంతో ఆయనకు రాష్ట్ర బాధ్యతలు అప్పగిస్తారా అనే టోక్ జోరందుకుంది. కేంద్రమంత్రిగా ఉన్నా రాష్ట్ర పార్టీ బాధ్యతలు కూడా నిర్వహించగల సమర్ధత ఆయనకు ఉంది.ఈ విషయంపై పార్టీ వర్గాలు కూడా సానుకూలంగా చర్చించుకుంటున్నారు.పార్టీ అధినాయకత్వం కూడా గతంలో చేసిన తప్పుతో మరోసారి బండికే అవకాశం ఇవ్వబోతుందన్న ప్రచారం జోరుగా పార్టీలో సాగుతోంది.సంజయ్‌కే అవకాశం ఇవ్వాలని తెలంగాణ బీజేపీ కేడర్ ఆశిస్తోంది. ఫైనల్‌గా ఏం

# బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర నిధులను పక్కదారి పట్టించింది - కేంద్రమంత్రి

ఖమ్మం, మధిర, పాలేరు నియోజకవర్గాలలో కేంద్ర మంత్రులు ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తరఫున వరద బాధితులకు అండగా నిలుస్తామని, వరదల్లో నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తాను రాజకీయాలు చేసేందుకు ఇక్కడికి రాలేదని.. రైతులను ఆదుకునేందుకే వచ్చానన్నారు. తాను కూడా రైతునేనని.. రైతుల కష్టాలు తనకు బాగా తెలుసన్నారు. వరదల కారణంగా పంటలు దెబ్బతిన్నాయని.. గతంలో ఇలాంటి పరిస్థితులు ఎన్నడూ చూడలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర నిధులను పక్కదారి పట్టించిందని ఆరోపించారు కేంద్రమంత్రి. ఈసారి అలా జరగకుండా చూస్తామని పేర్కొన్నారు.

# జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో 501 ఉచిత మట్టి గణపతులు పంపిణీ.

**ముఖ్య అతిథిలుగా బెల్లంపల్లి ఆర్ డి ఓ హరికృష్ణ,1టౌన్ ఎస్ హెచ్ ఓ దేవయ్యలు**

**పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరు మట్టిగణపతులను పూజంచండి:ఆర్ డి ఓ హరికృష్ణ...**



బెల్లంపల్లి సెప్టెంబర్06(అఖండ భూమి):జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో పర్యావరణ పరిరక్షణ కొరకు బెల్లంపల్లి పట్టణ కాంటచౌరస్తా వద్ద పర్యావరణ పరిరక్షణ కొరకు భక్తులకు ఉచితంగా 501 మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి ఆర్ డి ఓ హరికృష్ణ,పాల్గొని పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రజలు అందరు మట్టి గణపతులను పూజించాలని కోరారు.ప్రతి సంవత్సరం జనహిత సేవా సమితి వారు మట్టి గణపతులు పంపిణీ చేయడం అభినందనీయం అని జనహిత సేవా సమితి సేవలని అభినందించారు.ఈ కార్యక్రమంలో 1టౌన్ ఎస్ హెచ్ ఓ దేవయ్య, మాట్లాడుతూ...ప్రజలందరు శాంతియుత వాతావరణం లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు.ఉచితంగా మట్టి గణపతులు పంపిణీ చేస్తున్న జనహిత సేవా సమితి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ.. జనహిత సేవా సమితి ఆవిర్భావం నుండి ఎనిమిది సంవత్సరాలు గా పర్యావరణ పరిరక్షణ కొరకు దాతల సహకారం తో మట్టి గణపతులు పంపిణీ చేస్తున్నామని దాతల సహకారంతో ఈరోజు 501 మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేస్తున్నామని పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రజలు రసాయనాలతో కూడిన పీ ఓ పీ విగ్రహాలు కాకుండా మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణ కొరకు సహకరించాలని కోరారు.మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం కొరకు సహకారం అందించిన దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## విజయవాడ వరద బాధితుల సహాయార్థం కదిలిన చింతలూరు యువత.



ఆలమూరు (అఖండ భూమి):బుడమేరు పొంగి, కృష్ణానది ఉ ప్పొంగి వరదలతో తీవ్ర ఇక్కట్లకు గురైన విజయవాడ వరద బాధితుల సహాయార్థం" మేము సైతం" అంటూ ఆలమూరు మండలం చింతలూరు గ్రామానికి చెందిన యువకులు కదిలారు. చింతలూరు గ్రామ ప్రజల సహకారంతో రూ.1 లక్ష విలువైన 9 రకాల నిత్యావసర సరుకులతో కూడిన 1000 కిట్లను రూపొందించి వాటిని బాధితులకు అందజేయడానికి శుక్రవారం బయలుదేరి వెళ్లారు. గురువారం రాత్రి చింతలూరు ధన్వంతరి ఆలయంలో మహిళలు, గ్రామస్తుల సహకారంతో ఈ కిట్లను ప్యాక్ చేశారు. వరద బాధితుల సహాయం కోసం తమ వంతుగా చేయూత అందించడానికి ముందుకు కదిలిన చింతలూరు యువతను పలువురు అభినందించారు.

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావుని మర్యాదపూర్వకంగా కలసిన చొప్పెల్ల ఇటుక బట్టీ యూనియన్ యజమానులు.

### సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి.





ఆలమూరు (అఖండ భూమి):ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామ ఇటుక బట్టీ యూనియన్ యజమానులు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుని వాడపాలెంలోని ఆయన స్వగృహం వద్ద శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గత వైసీపీ ప్రభుత్వంలో తమ సమస్యలపై ఎన్నిసార్లు గోడు వినిపించినా పరిష్కార మార్గం చూపలేదని ఆవేదన వ్యక్తం చేసారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తమ సమస్యలకు పరిష్కారం దొరుకుతాదనే నమ్మకం ఉందని అందుకే సమస్యలను ఎమ్మెల్యే సత్యానందరావు వారికి విన్నవించామని బట్టీ యూనియన్ యజమానులు తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే బండారు హామీ ఇచ్చారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారుకి దుశ్శాలువా కప్పి,పూలమాల వేసి ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేసిన బట్టీ యూనియన్ యజమానులు. ఈ కార్యక్రమంలో బట్టీ యూనియన్ యజమానులు టిడిపి ఆలమూరు మండల అధ్యక్షులు మెర్ల గోపాలస్వామి, తోరాటి సత్తిబాబు, జాంపోలు వెంకట్రావు, బళ్ళ హరికృష్ణ, సుంకర కామరాజు, పల్ల గోవిందు, ఆకుల బులిరెడ్డి, అందే తాతాజీ, మురకుండ సూరిబాబు, తోరాటి సుబ్రహ్మణ్యం, ఆకుల రాంబాబు, బల్ల వెంకటరెడ్డి, మద్దిరెడ్డి బాల, తోరాటి సూరిబాబు, దాసరి శ్రీను, అన్యం వెంకన్న, జగతా వెంకన్న, సుంకర శ్రీను, సుంకర రాముడు, దూడల రాజు, మన్యం వీరబాబు, అబ్బిశెట్టి రాధాకృష్ణ, పల్ల దుర్గయ్య, పల్ల సూరిబాబు, పాలూరి బుల్లబ్బాయి, ధర్మాసుల వీరబ్బాయి, జిలగం గణేష్, సుంకర రాజు, వెలిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అడ్డా దిడ్డంగా హైవే పనులు.





జి మాడుగుల సెప్టెంబర్ 6 అఖండ భూమి. లంబసింగి నుండి అరకు వరకు సాగుతున్న 516 ఈ హైవే పనులు మండలంలో హైవే అధికారులా ఇష్టానుసారంగా సాగుతుంది.మండలంలో చేపట్టిన హైవే పనులలో కనీసం ప్రత్యామ్నాయ రహదారి ఇవ్వకుండా రహదారి ఇరులవైపులా మట్టి తీసి బురద మయం చేస్తున్నారు. దీంతో జి మాడుగుల నుండి పాడేరు, పాడేరు నుండి జి.మాడుగుల వైపు వెళ్లే వాహనాలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఇదే రహదారి గుండా పాడేరు జిల్లా ఆసుపత్రికి వెళ్లే సైతం తీరా అవస్థలు పడుతుంది. రహదారి పనులు జరుగుతున్నప్పుడు డైవర్షన్స్ కల్పించాల్సిన అవసరం ఉంది. కానీ ఇక్కడ జరుగుతున్న పనులలో ఎలాంటి డైవర్షన్స్ ఏర్పాటు చెయ్యకుండా,ఒక్కొక్క చోట డైవర్షన్స్ ఏర్పాటు చేస్తే అక్కడ బోర్డు ఏర్పాటు లాంటివి లేకుండా వాళ్లకు ఇష్టం సారంగా చేసుకుంటూ పోతున్నారు. దీంతో అటుగా ప్రయాణిస్తున్న వాహనాలు మధ్యలో వెళ్లి బురదలో ఇరుకుంటున్నాయి. అత్యవసర వాహనాలు సైతం ఈ రోడ్డులో ప్రయాణం చేయాలంటే అవస్థలు పడకా తప్పడం లేదు. రోడ్డు మొత్తం బూరుద మాయం చేస్తా ఇరువైపులా మట్టి నీ నింపేయడ్డం తో చిన్న చినుకు వచ్చిన రహదారి చిత్తడి గా మారి ప్రమాదాలకు పిలుపునిస్తుంది. ఈ రహదారులో ప్రయాణించడం అంటే ప్రమాదాలకు ఎదురెళ్ళడమే అనే భావన కలుగుతుంది రహదారి పనులు చేస్తున్నప్పుడు కనీసం సూపర్వైజర్ సైతం లేకుండా హై వే అధికారులుతో పనులు చేయడం ఇక్కడ పరిపాటీగా మారింది. ఈ రహదారి పనులు చేస్తున్నప్పుడు ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులు తప్పకుండా ఉండాల్సినప్పటికీ ఎక్కడ వారి జాడ కనిపించదు. రహదారిపై సంబంధిత హైవే అథారిటీ వాళ్లకు ఎన్ని మార్లు చెప్పిన కనీసం పట్టించుకోవడంలేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు హైవే రహదారి నిర్మాణ పనులపై దృష్టి సారించి ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా హైవే పనులు నిర్వహించాలని మండల వాసులు కోరుతున్నారు.

## విజయవాడ వరద బాధితులకు సహాయం చేద్దాం - జూనియర్ రెడ్ క్రాస్.





కడియం (అఖండ భూమి):మండల కేంద్రం కడియం ఏ వి ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, జూనియర్ రెడ్ క్రాస్ నోడల్ టీచర్ గొల్లపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో జూనియర్ రెడ్ క్రాస్ విద్యార్థులు వరద బాధితులకు విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమాన్ని ఎం.పీ.పీ వెలుగుబంటి సత్య వర ప్రసాద్ వెయ్యి రూపాయలు విరాళం ఇచ్చి ప్రారంభించారు. వెలుగుబంటి రఘురాం, ఎస్.ఎం.సి అధ్యక్షురాలు పి. సత్య చెరో 500 రూపాయలు విరాళం ఇవ్వగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. సత్యనారాయణ, నోడల్ టీచర్ జి. సత్యనారాయణలు చెరో వెయ్యి రూపాయలు విరాళంగా అందజేశారు. 30 మంది రెడ్ క్రాస్ విద్యార్థులు గ్రామ ప్రధాన వీధుల్లో విరాళాలు సేకరించగా వారితో పాటు సత్యప్రసాద్, నానీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సేకరించిన విరాళాలు మొత్తం 22,841 రూపాయాలను సీఎం రిలీఫ్ ఫండ్ కు జమ చేయడం జరుగుతుందని నోడల్ టీచర్ జి.సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు వీరబాబును, సువర్ణవేణి, డేవిడ్, అక్షయ, శరత్ బాబు, గిరిజలను, ఎంపీపీ సత్య వర ప్రసాద్, నాని, హెచ్.ఎం సత్యనారాయణ అభినందించారు.

## మట్టి గణపయ్యనే పూజిద్దాం-పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.

### పాఠశాల ముఖ్య సలహాదారుడు జీజే పుత్ర కుమార్.




ఆలమూరు (అఖండ భూమి):ఈ రోజు శనివారం జరిగే వినాయక చవితిని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆలమూరు మండలం చెముడులంక శ్రీ సత్యా విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యం సొంత నిధులతో మట్టితో పలు రకాల గణపయ్య ప్రతిమలను విద్యార్థులు, ఉపాధ్యాయులు సమన్వయంతో తయారుచేసి చెముడులంక పరిసర గ్రామాల ప్రజలకు పంపిణీ చేసారు. పాఠశాల ముఖ్య సలహాదారుడు జీజే పుత్ర కుమార్ మాట్లాడుతూ మట్టి గణపయ్యను పూజించడం వలన పర్యావరణాన్ని పరిరక్షించవచ్చునని ఇప్పటికే పారిశ్రామిక ప్రాంతాల వలన భూగర్భ జలాలు ముప్పావు శాతం కలుషితమయ్యాయని మట్టి గణపయ్యని పూజించడం వల్ల మన వంతుగా కాలుష్యం పెరగకుండా సహాయం చేసే వాళ్ళం అవుతామని ఆయన పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ జి విజయ్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రమోద్ మాట్లాడుతూ కాలుష్య కోరల నుంచి మనల్ని మనం రక్షించుకునేందుకు మట్టితో తయారుచేసిన ప్రతిమలే శ్రేయస్సు అని వారు కొనియాడారు. హిందూ మతాన్ని గౌరవిస్తూ కాలుష్యానికి దారి తీసే వాటిని వ్యతిరేకిస్తూ తమ వంతు నైతిక బాధ్యతను ప్రతి ఒక్కరూ అవలంబించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వరావు, పద్మావతి, కృష్ణమూర్తి, జార్జ్ పాల్గొన్నారు.

## మేమున్నామంటూ...వృద్ధురాలికి చేయూత



యర్రగొండపాలెం, అఖండ భూమి:వృద్ధాప్యంతో బాధపడుతు ప్రభుత్వం అందించే వృద్ధాప్య పెన్షన్ నిలిచిపోయి ,బాధపడుతున్న 70 ఏళ్ళ వృద్ధురాలికి మేమున్నాం అంటు చేయూత అందించారు. యస్ యస్ ఆర్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు శుక్రవారం వేగినాటి కోటయ్యనగర్ లో నివాసముంటున్న 70 ఏళ్ళ బత్తిని రంగమ్మ ఆ కాలనిలోని ఓ గుడిని శుభ్రం చేస్తూ జీవనం సాగిస్తుంది.బ్రతుకు భారంగా సరిపడ ఆదాయంలేక బాధపడుతున్న ఆ వృద్ధురాలి దీనస్దితి తెలుసుకున్న యస్ యస్ ఆర్ సంస్థ,బియ్యం నిత్యవసర వస్తువులను అందించి ఓదార్పుగా నిలిచింది.ఈ సందర్భంగా అధ్యక్షులు కంచి బాలసుబ్రమణ్యం మాట్లాడుతు ప్రతినెల ఒకరికి తమ సంస్థ తరుపున తమ వంతు సహాయం అందిస్తున్నామని,యువకులు కూడా నిరుపేదలకు,ధీనస్దితిలో ఉన్నవారికి సహాయం అందించేందుకు ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో మనం రూరల్ డెవలప్మెంట్ సొసైటి చైర్మేన్ సయ్యద్ షాబీర్ హుసేన్ ,సీనియర్ పాత్రికేయులు చేకూరి చంద్రశేఖర్ ,కోటయ్యకాలని విధ్యాకమీటి చైర్మేన్ తెప్పలి చిన్నప్రభుధాస్ ,షేక్ నాసర్ వలి,సుగ్రీవు గిరిధర్ కుమార్ ,నాదేండ్ల నారయణ,తదితరులు పాల్గోన్నారు.స

## సెప్టెంబర్ 10న యర్రగొండపాలెంలో జాబ్ మేళా ....

### శ్రీధర్ నాయుడు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్.




యర్రగొండపాలెం, అఖండ భూమి:పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 10వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆద్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ నాయుడు, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్, జవహర్ నాలెడ్జ్ సెంటర్ కో ఆర్డినేటర్, వైస్ ప్రిన్సిపాల్ మరియు ఆంగ్ల అధ్యాపకులు డా పి ప్రదీప్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో పే టి యం కంపెనీ, హెటేరో లాబ్స్ లిమిటెడ్ మరియు ఇన్నోవ్ సోర్స్ (ఎస్ బి ఐ కార్డ్స్) పాల్గొంటున్నాయన్నారు.పేటీయం కంపెనీకి ఇంటర్ మరియు డిగ్రీ అర్హత కలిగినవారు అప్లై చేసుకోవచ్చు. వీరు యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలో పనిచేయవలసి ఉ ంటుందని వీరికి జీతం నెలకు 15000 నుండి మొదలవుతుందన్నారు.హెటెరో కంపెనీకి %దీ.ూఎ జష్టవఎ-అరతీఎ, దీ.ూఎ% లేదా %దీ.జశీఎ/ వీ.ూఎ/ ×ు×% ఫిట్టర్స్ మరియు ఎలక్ట్రీషన్ చేసిన వారు అర్హులు. వీరికి సంవత్సరానికి 2.21 లక్షల నుండి 2.81 లక్షల వరకు ఉంటుంది. వీరు హైదరాబాద్ నందు పనిచేయవలసి ఉంటుంది.ఇన్నోవ్ సోర్స్ కంపెనీకి ఇంటర్ మరియు ఆ పైన చదివిన వారు అర్హులు. వీరు యర్రగొండపాలెం నియోజకవర్గ మరియు గిద్దలూరు, మాచర్ల తదితర ప్రాంతాలలో పనిచేయవలసి ఉంటుంది. వీరికి జీతం వారి ప్రతిభ ఆధారంగా నెలకు 15000-20000 వరకు ఉంటుంది.ఈ ఉద్యోగాలకు 19 సంవత్సరాల నుండి 28 సంవత్సరాల వరకు ఉన్న వారు అర్హులని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా జి శ్రీధర్ నాయుడు తెలిపారు.

## గణేశుడు మండపాలకు నిబంధనలు తప్పనిసరి....



ఎస్ రాయవరం మండలం సెప్టెంబర్ 6 అఖండ భూమి గణేష్ మండపాలు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ రాయవరం ఎస్ఐ విభీషణరావు అన్నారు. సింగల్ ఇండో ద్వారా మండపాలుకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అలాగే విద్యుత్ శాఖ అధికారులతో ఆ ఏ మండపాలు లైటింగ్ ఇతర నిర్వహణ తదితరులు విషయాలు వివరించి. మరియు ఊరేగింపులను పరిమితికిమించి డీజే సౌండ్ సిస్టం వాడడం చట్ట విరుద్ధమని అన్నారు ప్రతి ప్రాంతాల్లో ఏర్పాటు చేసే మండపాలు వద్ద తప్పనిసరిగా ప్రజా రవాణాకు ఆటంకం లేకుండా చూడాలని సూచించారు ఉత్సవాలలో పర్యావరణహితమైన వస్తువులనే వాడాలని ప్లాస్టిక్ తదితర వస్తాను వాడడానికి దూరంగా ఉండి సహసిద్ధమైన ప్రకృతి సంబంధ అలంకరణ చేసుకోవాలని సూచించారు.

## నాలుగు విడతలుగా నాలుగు మండలాల్లో జనవాణి కార్యక్రమం, తొలివిడతగా.....



నక్కపల్లి మండలం సెప్టెంబర్ 6 అఖండ భూమి న్యూస్ మండలంలో జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం జనవాణి. కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి శివదత్త మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో జనసేన పార్టీ వుండే విధంగా ప్రణాళిక సిద్ధం చేసిన , అందులో భాగంగా తొలివిడత జనవాణి కార్యక్రమం నక్కపల్లి మండలం జనసేన పార్టీ కార్యాలయంలో నెల రోజుల పాటు జరుగును, ప్రతిరోజూ ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆర్జీలు స్వీకరించబడును. కార్యాలయంలో అందుబాటులో వుండే నాయకులు: కాగిత ఎంపీటీసీ, అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు,అనకాపల్లి జిల్లా సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు,పాముగణేష్.యలమంచిలి చంద్రరావు., పిక్కి స్వామి. కష్టాల్లో ఉన్న తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం ఆరు కోట్ల విరాళం ప్రకటించిన పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన పాయకరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సేనాపతి బాబూరావు మాస్టర్, దార్లపూడి రంగా, గోవిందరావు, గణేష్, చందర్రావు, పిక్కి స్వామి, బత్తిన గోవింద్, జగన్, జగన్నాధరావు, చిన్నా, శ్రీను, రాము, యారయ్య, తమ్మారావు, నాగరాజు, రమణ, రాజు బంగారి, రాజు, సతీష్, లోవరాజు, వెంకటరమణ, మహేష్ తదితరులు వున్నారు.

## స్కూల్ పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు.



ఎస్ రాయవరం మండలం సెప్టెంబర్ 6 అఖండ భూమి న్యూస్ మండలంలో ధర్మవరం గ్రామంలో వైద్యధికారులు డాక్టర్ రాజేశ్వరి , డాక్టర్ రామ్ నాయక్ ఆదేశాల మేరకు హెల్త్ వెల్నెస్ సెంటర్ ఆరోగ్య పర్యవేక్షకులు షేక్ అమీర్ షాజిద్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పర్సనల్ హైజాన్ అండ్ ఇనోవేర్నమెంట్ సైనిటేషన్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. తధానంతరం 10 ఇయర్స్ టి టి, 15 ఇయర్స్ టీటీ స్కూల్ పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో హెల్త్ వెల్నెస్ సెంటర్ ఎం.ఎల్ హెచ్ పి-ప్రమీల కుమారి, హెల్త్ సెక్రటరీ దాలియమ్మ, ఆశ కార్యకర్త రాజ్యలక్ష్మి హై స్కూల్ హెచ్ఎం,ఎబి శ్రీనివాసరావు ,, మిగతా ఉపాధ్యాయులు అప్పలనాయుడు ,ప్రకాష్ , సూరిబాబు , తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ విద్య బోధన



యర్రగొండపాలెం అఖండ భూమి. యర్రగొండపాలెం మండలం కొలుకుల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ విద్య బోధిస్తున్న ఉపాధ్యాయులు, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పటికీ విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకొని అదనంగా తరగతులకు కూడా ఉత్తమంగా ఉపాధ్యాయులు హాజరవుతూ విద్య బోధన చేస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు బాలు నాయక్, ఉపాధ్యాయుల, ఉపాధ్యాయునీయులు సిబ్బంది ఉన్నారు.

## యానం/సుంకరపాలెం శ్రీ చైతన్య పాఠశాలలో వినాయక చవితి మహోత్సవం ఘనంగా నిర్వహించారు.







యానం(అఖండ భూమి)శ్రీ చైతన్య విద్యాసంస్థల ఉత్తరాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఎ.జి.యం యం.వి సురేష్ ఆధ్వర్యంలో కాకినాడ రీజనల్ ఇంచార్జ్ పి గోపీనాథ్ పర్యవేక్షణలో యానం/సుంకరపాలెం శ్రీ చైతన్య పాఠశాల వినాయక చవితి మహోత్సవం ముందుగానే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి గిరిధర్ అధ్యక్షతన విఘ్నేశ్వరస్వామి వారి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని-విద్యార్థులు వినాయకుని వేషధారణతో ఆకట్టుకున్నారు. ఈ పండుగ జరుపుకోవడానికి గల ప్రాముఖ్యతను విఘ్నాలు తొలగిపోతాయి శుభ ఫలితాలు కలుగుతాయని విజయలక్ష్మి గిరిదర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ టి.శ్రీనివాస్ సుంకరపాలెం డీన్-టి. వెంకటరత్నం,యానాం డీన్-ఎం.శేషగిరిరావు, ఎ.ఒ. కుమార్, ప్రైమరీ ఇంచార్జ్ లు ఉషారాణి, విజయలక్ష్మి, ప్రీ-ప్రైమరీ ఇన్చార్జ్ అన్నపూర్ణ, మరియు ఉపాధ్యాయిని-ఉపాధ్యాయులు, విద్యార్థిని-విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం!

### అరకు మాజీ ఎంపీ గుడ్డేటి మాధవి



కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) వినాయక చవితి జరుపుకునే ప్రతి ఒక్కరు మట్టి వినాయకున్ని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని అరకు పార్లమెంట్ మాజీ సభ్యురాలు గొట్టేటి మాధవి భక్తులకు పిలుపునిచ్చారు. మాజీ ఎంపీ స్వగ్రామమైన శరభన్నపాలెంలో మట్టి వినాయకుని సొంతంగా తయారు చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అఖండ బ్రహ్మ నాయకుడు ఆది దేవుడు విఘ్నేశ్వరుడు పండుగని జరుపుకునే భక్తులందరూ మట్టి వినాయకుడిని పూజించినట్లయితే పర్యవనానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్లాస్టిక్ వంటి విగ్రహాలను పూజించినట్లయితే పర్యావరణానికి ఎంతో కీడు చేసినట్లు అవుతుందని ఆమె అన్నారు కావున భక్తులందరూ మట్టి వినాయకుడిని పూజించి అందరికీ ఆదర్శవంతంగా నిలవాలని ఆమె కోరారు ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు

## విజయవాడ వరద బాధితులకు ఎమ్మెల్యే బండారు సమక్షంలో చొప్పెల్ల ఇటుక బట్టీ యూనియన్

### యజమానులు రూ.70 వేలు విలువ చేసే 3 టన్నుల కూరగాయలు అందజేత.




ఆలమూరు (అఖండ భూమి):కనివిని ఎరుగని రీతిలో,మునుపెన్నడు లేని విధంగా బుడమేరు పొంగడం వలన వరద బీభిత్సంతో విజయవాడ నగరం అతలకుతలమైనది. ఈ విపత్కర పరిస్థితులతో నగర వాసులు దిక్కుతోచని స్థితిలో ఉండటం చూసి చలించి పెద్ద మనసుతో ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామ ఇటుక బట్టీ యూనియన్ యజమానులు సుమారు రూ.70 వేలు విలువచేసె 3 టన్నుల కూరగాయలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమక్షంలో, యువనేత బండారు సంజీవ్ ద్వారా వరద బాధితులకు విజయవాడ పంపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వం అని, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండె చొప్పెల్ల గ్రామ బట్టీ యూనియన్ యజమానులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో బట్టీ యూనియన్ యజమానులు టిడిపి ఆలమూరు మండల అధ్యక్షులు మెర్ల గోపాలస్వామి, జాంపోలు నాగేశ్వర్రావు, తోరాటి సత్తిబాబు, జాంపోలు వెంకట్రావు, బళ్ళ హరికృష్ణ, సుంకర కామరాజు, పల్ల గోవిందు, ఆకుల బులిరెడ్డి, అందే తాతాజీ, మురకుండ సూరిబాబు, తోరాటి సుబ్రహ్మణ్యం, ఆకుల రాంబాబు, బల్ల వెంకటరెడ్డి, పల్ల వెంకటరెడ్డి, మద్దిరెడ్డి బాల, తోరాటి సూరిబాబు, దాసరి శ్రీను, అన్యం వెంకన్న, జగతా వెంకన్న, సుంకర శ్రీను, సుంకర రాముడు, దూడల రాజు, మన్యం వీరబాబు, అబ్బిశెట్టి రాధాకృష్ణ, పల్ల దుర్గయ్య, పల్ల సూరిబాబు, పాలూరి బుల్లబ్బాయి, ధర్మాసుల వీరబ్బాయి, జిలగం గణేష్, సుంకర రాజు, వెలిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్‌ని మర్యాదపూర్వకంగా కలసిన చొప్పెల్ల ఇటుక బట్టీ యూనియన్ యజమానులు.

### సమస్యలు పరిష్కరించాలని బండారు కి వినతి.





ఆలమూరు (అఖండ భూమి):ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామ ఇటుక బట్టీ యూనియన్ యజమానులు జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ ని వాడపాలెంలోని ఆయన స్వగృహం వద్ద శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గత వైసీపీ ప్రభుత్వంలో తమ సమస్యలపై ఎన్నిసార్లు గోడు వినిపించినా పరిష్కార మార్గం చూపలేదని ఆవేదన వ్యక్తం చేసారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తమ సమస్యలకు పరిష్కారం దొరుకుతాదనే నమ్మకం ఉందని అందుకే సమస్యలను బండారు శ్రీనివాస్ వారికి విన్నవించామని బట్టీ యూనియన్ యజమానులు తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తామని బండారు హామీ ఇచ్చారని అన్నారు. అనంతరం బండారు శ్రీనివాస్ కి దుశ్శాలువా కప్పి,పూలమాల వేసి ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేసిన బట్టీ యూనియన్ యజమానులు. ఈ కార్యక్రమంలో బట్టీ యూనియన్ యజమానులు టిడిపి ఆలమూరు మండల అధ్యక్షులు మెర్ల గోపాలస్వామి, జాంపోలు నాగేశ్వర్రావు, తోరాటి సత్తిబాబు, జాంపోలు వెంకట్రావు, బళ్ళ హరికృష్ణ, సుంకర కామరాజు, పల్ల గోవిందు, ఆకుల బులిరెడ్డి, అందే తాతాజీ, మురకుండ సూరిబాబు, తోరాటి సుబ్రహ్మణ్యం, ఆకుల రాంబాబు, బల్ల వెంకటరెడ్డి, పల్ల వెంకటరెడ్డి, మద్దిరెడ్డి బాల, తోరాటి సూరిబాబు, దాసరి శ్రీను, అన్యం వెంకన్న, జగతా వెంకన్న, సుంకర శ్రీను, సుంకర రాముడు, దూడల రాజు, మన్యం వీరబాబు, అబ్బిశెట్టి రాధాకృష్ణ, పల్ల దుర్గయ్య, పల్ల సూరిబాబు, పాలూరి బుల్లబ్బాయి, ధర్మాసుల వీరబ్బాయి, జిలగం గణేష్, సుంకర రాజు, వెలిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## కడియపులంక శ్రీ సత్యదేవ నర్సరీలో వన గణపతి వినాయకుడు.




కడియం (అఖండ భూమి):వినాయక చవితిని పురస్కరించుకొని తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం కడియపులంక గ్రామంలోని శ్రీ సత్యదేవ నర్సరీలో వన గణపతి వినాయకుడిని ఏర్పాటు చేయడం ప్రత్యేకం. వినాయకుడికి ప్రీతికరమైన, ఇష్టమైన వెలగకాయలు, మారేడుకాయలను ఉపయోగించి వినాయకుని ప్రతిరూపమును తయారు చేయడమైనది. దీనికి ఉపయోగించిన వెలగకాయలు 1000, మారేడుకాయలు 500, వివిధ రకముల రంగుల రాళ్ళను, 10,000మెండో గ్రాస్,1000క్లోరొఫైటం, 500ఉజీనియా మొక్కలను ఉపయోగించి వన గణపతి చిత్రాన్ని రూపాకల్పన చేశారు. పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలని శ్రీ సత్యదేవ నర్సరీ అధినేత డాక్టర్ పుల్లా చంటియ్య వారి కుమారుడు పెద సత్యనారాయణ అన్నారు. శ్రీ సత్యదేవ నర్సరీలో గణపతి రూపం ప్రతిబింబించే విధంగా ఏర్పాటు చేసిన వన గణపతి వినాయకుడి ఆకృతి చూపరులను ఆకట్టుకుంటోంది.

## మట్టి విగ్రహాలు పంపినిచేసిన ముస్లిం సోదరులు... పాల్గొన్న లింగోలు పండు...



అమలాపురం(అఖండభూమి) ముస్లిం సోదరుల చే మట్టి విగ్రహాలు పంపిణీ.కాలుష్యాని కి ఇబ్బంది కాకుండా మట్టి విగ్రహాలని అందరూ ఉపయో గించాలని జనసేన నాయకులు అన్నారు.స్థానిక మసిద్ సెంటర్ వద్ద శుక్రవారం అమలాపురం జనసేన పార్టీ ,జానీ భాష సేవా సమితి.అధినేత షేక్ కరీముల్లా బాబా ఆధ్వర్యంలో వినాయక చవితి పురస్కరించుకొని హిందూ సోదరులకు ఉచితం గా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన జనసేన పార్టీ సీనియర్ నాయ కులు లింగోలు పండు మొహ మ్మద్ బషీర్లు మాట్లాడుతూ కాలుష్యానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను ఉపయోగించడం ఉత్తమం అన్నారు.అలాగే వినాయక చవితి నిమజ్జనాల్లో ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరు ఉత్సా హంగా చేసుకోవాలన్నారు. మెయిన్ రోడ్డు వద్ద ముస్లిం సోదరులు ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ చేశారు.కార్యక్రమంలో లింగోలు పండు చేతుల మీదుగా విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. జనసేన నాయకులు తిక్కా సరస్వతి, మొహమ్మద్ మహబూబ్ షరీఫ్,మునవర్,షఫీ,భాష , బాబులు, దూలం బుజ్జి కొరసాల వీరబాబు. పవన్ మారుతి కేర్ సభ్యులు. పాల్గొన్నారు.

## జన సైనికులు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు అధ్యయనం చేయాలి

### జనసేన పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య







కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జనసైనికులు వీర మహిళలు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై అధ్యయనం చేస్తూనే కూటమి ప్రభుత్వము చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి చేర్చాలని అరకు పార్లమెంటు పాడేరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య తెలిపారని కొయ్యూరు మండల పార్టీ అధ్యక్షుడు గూడెం లక్ష్మణ్ ఒక ప్రకటనలోతెలిపారు శుక్రవారం పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ శ్రేణులుఅందరూ పార్టీ ప్రతిష్టాత్మక నిర్వహించే సమావేశాలు, కార్యక్రమాల్లో ప్రోటోకాల్ నిబంధనలు విస్మరించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారని తెలిపారు ముఖ్యంగా మిత్రపక్షలతో కలిసి రానున్న ఎన్నికలే లక్ష్యంగా కృషిచేస్తున్నామని అందుకు ప్రతి పంచాయతీ పరిధిలో విద్యావంతులైన నాయకులను పరిశీలించి బరిలో దింపే యోచన చేస్తున్నామని అందుకు మండల అధ్యక్షులు జిల్లా కమిటీ నాయకులు హోదాలో ఉన్న అందరూ తమ వంతుగా పార్టీ విధి విధానాలతో ఎంపిక ప్రక్రియలో భాగంగా వేగం పెంచాలన్నారని అన్నారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం గూడెం మండలం అధ్యక్షులు కొయ్యం బాలరాజు చింతపల్లి అధ్యక్షులు వంతల బుజ్జిబాబు పాడేరు మండల అధ్యక్షుడు నందోలి మురళీకృష్ణ సోషల్ మీడియా విభాగ అధ్యక్షులు సాలిబు అశోకు తదితరులు పాల్గొన్నారని గూడెం లక్ష్మణ్ తెలిపారు

# హెచ్.ఐ.వి . పట్ల గ్రామస్తులకు అవగాహన"






ఎస్ రాయవరం మండలం సెప్టెంబర్ 6 అఖండ భూమి న్యూస్ మండలంలో వెంకటాపురం, కర్రివానిపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లాఎయిడ్స్ నియంత్రణ సంస్థ చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలోమీకు తెలుసా శుక్రవారం న డిస్టిక్ రిసోర్స్ పర్సన్ ఎస్.గోవిందరావు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ హెచ్.ఐ.వి.మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు,ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు 2 నెలల పాటు నాకో నేత్రత్వం లోమీకు తెలుసా జిల్లా స్థాయి ఇంటెన్సిఫైడ్ ఐ ఇ సి క్యాంపెయిన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోంది. లింక్ వర్కర్స్ మాట్లాడుతూ హెచ్ .ఐ.వి మరియు సుఖవ్యాధులు(ఎస్టీ .ఐ.ల గురించి పరిజ్ఞానం, అవగాహన మరియు హెచ్.ఐ.వి. ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన కలిగించి తద్వారాఎక్కువ మంది హెచ్. ఐ.వి .పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా నేకో ఆదేశాలకనుగుణంగా హెచ్ఐవి మరియు ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు -2017 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో యస్.రాయవరం మండలం లో వెంకటాపురం గ్రామం మరియు కరివానిపాలెం గ్రామం హెల్త్ స్టాప్ అండ్ అంగన్వాడి స్టాప గ్రామ ప్రజలు యూత్ లింక్ వర్కర్స్ షేక్ నసీమా,ఎస్ భవాని, వై అప్పలనస, మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# పౌష్టికాహార మాసోత్సవాలు




పిట్టలవానిపాలెం సెప్టెంబర్ 6 (అఖండ భూమి) : బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని చందోలు గ్రామం పంచాయతీ పరిధిలోని నదిమల్లపాలెం హతహర్ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు సూపర్వైజర్ అరుణ కుమారి మాట్లాడుతూ బాలింతలు గర్భవంతులు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవటం వలన ఆరోగ్యం పదిలంగా ఉండటంతో పాటు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు ఏడాది లోపు పిల్లలకు పౌష్టికాహారలోపం ఆకుకూరలు పాలు మాంసం ఏ సి విటమిన్లు ఉన్న ఆహారం ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి చిన్నారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# నగరపంచాయితీలో డిప్యూటీ సి.ఎం పవన్ చిత్రపటం..



ముమ్మిడివరం(అఖండభూమి) శుక్రవారం ముమ్మిడివరం నగరపంచాయితీ కమిషనర్ కార్యాలయంనందు నందు నగర పంచాయతీ పరిధిలో ఉన్న ఏడు సచివాలయాల్లో ముమ్మిడివరం టౌన్ అధ్యక్షులు కర్రా దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసారు.ఈ కార్య క్రమంలో టిడిపి ఫ్లోర్ లీడర్ ములపర్తి బాలకృష్ణ,ముమ్మిడి వరం మండల అధ్యక్షులు దూడల స్వామి,కౌన్సిలర్ అడబాల సతీష్,జనసేన టౌన్ ప్రధానకార్యదర్శి మదాల శ్రీధర్,పిల్లామంగపతి,గొలకోటి సురేష్,యలమంచిలి బాల రాజు,గాలిదేవర బుల్లి, బండారు చిన్న,పాయసం సాయి,గంటా వాసు, జగతా సతీష్,గరగ సతీష్,కర్రి శివ, జగతా శివ,వక్కపట్ల గణేష్, అడబాల రామకృష్ణ,పాయసం శ్రీరామ్,దిగుమర్తి గోవిందరాజు, ర్యాలీ వంశీ,మాదాల వంశీ, విళ్ళ సాయి, తాడి పెదబాబు తెలుగుదేశం జనసేన కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత మట్టి రోడ్డు దారి మార్గం సౌకర్యం ని అయినా కల్పించండి...



(అనకాపల్లి జిల్లా), నర్సీపట్నం, సెప్టెంబర్-6(కండ భూమి) : నర్సీపట్నంలో స్థానికంగా నివాసం ఉంటున్న పెంకుల కాలనీ వాసులు రోడ్డు దారి మార్గం తో ఇబ్బంది పడుతున్నామన్నట్లుగా తెలియపరిచారు. ఇటీవల కాలంగా కురుస్తున్న వర్షాల కారణంగా తాము ఉండు దారి మార్గం తుప్పలతో అవి కాస్త మొక్కలు వలె పెరిగిపోయి నడిచేందుకు త్రోవనిదే లేకుండా త్రోవ మార్గమును మూసి వేయడం వలన ఇక్కడ నివసించే వారము ముఖ్యంగా మహిళలు, వృద్ధులు వంటి వారు పలు ఇబ్బందులు పడుతున్నట్లుగా తెలిపారు. అయితే గతంలో తాము నివసించే వీధి నందు సిసి రోడ్డు మార్గం ఏర్పాటు జరపాల్సిన పరిస్థితి అయినప్పటికీ దీనిలో భాగంగా రోడ్డు కొలతలు సైతం అప్పట్లో పనులు పూర్తయినప్పటికీ అయితే తమ దారిలో పడాల్సిన రోడ్డు పనులు కాస్త మరొక చోట పడేలా దారి మళ్లడంతో అప్పటినుండి ఇక్కడి వారమంతా రోడ్డు మార్గం సమస్య విషయమై ఆవేదన చెందుతూనే ఉన్నామన్నట్లుగా వ్యక్తపరిచారు. అయితే ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో తప్పులు బాగా పెరిగి కనిపిస్తున్నప్పటికీ వీటిని తొలగించే సిబ్బంది ఎవరూ రాకపోవడం పట్ల తమ సమస్యలను ఎవరు పట్టించుకోరా అని వాపోతున్నారు. ఇక్కడి దారి మార్గంగా బాగా పెరిగి కనిపిస్తున్న తుప్పల కారణంగా ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఇక్కడ మేము నివసిస్తున్న చోట కరెంటు సౌకర్యం కూడా అంతంత మాత్రమే ఉండటం కారణంగా మహిళలు ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. అలాగే పిల్లలు ఆటలు ఆడుకోవడం అనేది ఇక్కడ దారి మార్గం లేక ఇక్కడి తప్పులు కనిపించే దారి మార్గంలోనే ఆడుకునే వారిగా కనిపిస్తున్నారని అయితే ఇందులో ఎలాంటి విష సర్పాలు వంటివి చేరి ఉంటాయేమోనని అందుకనే ఎప్పుడు ఎలాంటి ప్రమాదాల బారిన పడాల్సి వస్తుందేమోనని వీరంతా భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున ఇక్కడ ఏపుగా పెరుగు కనిపిస్తున్న తుప్పలు వంటి వాటిని తొలగించే చర్యలు త్వరితగతిన తీసుకోవాలని అలాగే ఇక్కడ నివసించే తమకు కనీసం పాత మట్టి రోడ్డు దారి మార్గం సౌకర్యం అయిన కల్పించాలంటూ ఇక్కడ నివసించే ప్రజలంతా కోరుకుంటున్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మట్టి వినాయకుని పంపిణీ....




ఎస్ రాయవరం మండలం సెప్టెంబర్ 6 అఖండ భూమి న్యూస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదగుమ్ములూరు లో జీవశాస్త్ర ఉపాధ్యాయుని సుబ్రహ్మణ్యేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థులు వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను తయారుచేసి గ్రామంలోని ప్రజలకు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ జీవశాస్త్ర ఉపాధ్యాయుని సుబ్రహ్మణ్యేశ్వరి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. సుబ్రహ్మణ్యేశ్వరి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడంలో విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన విగ్రహాల కంటే మట్టి వినాయకుని పూజించడం ద్వారా పర్యావరణాన్ని రక్షించిన వారిలో మన పాత్ర ఉంటుందని ఆమె తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు సుధాకర్ విద్యార్థులును అభినందించారు.

# క్షేత్రస్థాయిలో శరవేగంగా వరద నష్టపరిహార అంచనా డాక్టర్ గ్లోరి యానెట్ సాపాటి



పిట్టలవానిపాలెం సెప్టెంబర్ 6 (అఖండ భూమి) : పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం గ్రామ సచివాలయ పరిధిలో స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశంతో వరద నష్ట పరిహారం అంచనా క్షేత్రస్థాయిలో శరవేగంగా జరుగుతున్నది. ఈ సందర్భంగా పిట్టలవానిపాలెం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానేట్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వరద ప్రాంతాల్లోనే స్వయంగా పర్యటిస్తూ యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న సహాయక చర్యలకు వారికి హార్దిక అభినందనలు తెలియజేస్తూ స్థానిక శాసనసభ్యులు నియోజకవర్గ పరిధిలోనే కాక, విజయవాడలో వరద ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాల్గొంటూ కూడా నియోజకవర్గంలో వరద నష్ట అంచనాకు ఆదేశించినందుకు కృతజ్ఞతలు ధన్యవాదములు తెలుపుతూ వరద నష్టం అంచనా త్వరగా పూర్తి చేయాలని,అర్హులైన రైతులందరికీ పార్టీలకతీతంగా వరద నష్టపరిహారం అందాలని సచివాలయ సిబ్బందిని కోరారు రైతే రాజు అనే నినాదంతో మా ప్రభుత్వం రైతుల పక్షంగా రైతుకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ అసిస్టెంట్ బ్రహ్మయ్య విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ బూచమ్మ, సెక్రటరీ రబ్బాని సర్వేయర్ సురేష్ ఎంపీటీసీ చేన్నుబోయిన గంగయ్య గ్రామ సర్పంచ్ శివ కుమారి గ్రామ పార్టీ అధ్యక్షులు కడియాల ప్రసాద్ ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు బూత్ ఇంచార్జి జయేంద్ర,పార్టీ నాయకులు వాసు బుడ్డా నాగరాజు మరియు రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ అలంకరణలతో మెరిసిపోతున్న వినాయక చవితి ఉత్సవ వేడుకలు ప్రారంభం...



(అనకాపల్లి జిల్లా) నర్సీపట్నం, సెప్టెంబర్-6(అఖండ భూమి) : నర్సీపట్నంలో వినాయక చవితి ఉత్సవ పండుగ వేడుకలు జరిపించేందుకై మొదలయ్యాయి. అనేక చోట్ల భారీ భారీ వినాయక విగ్రహా ఏర్పాటు చేసేవారిగా కనిపించారు. ముఖ్యంగా ఇక్కడి స్థానిక ఎస్సీ కాలనీ జాలరి వీధిలో ప్రతి ఏటా జరిపే వినాయక చవితి ఉత్సవాలకి అంగరంగ వైభవంగా భారీ అన్నదానం కార్యక్రమాలతో నిర్వహించడం అనేది ఆనవైతిగా వస్తుంది. వీటిలో భాగంగానే ఉత్సవ వేడుకల్లో భాగంగా రోడ్డు మార్గం ఇరువైపులా ఏర్పాటుచేసిన విద్యుత్ లైటింగ్ సెట్టింగ్ రంగురంగుల విద్యుత్ అలంకరణలతో మెరిసిపోయేటట్లుగా కనిపిస్తూ ఉండటంతో దారిన పోయే చూపురులను సైతం విశేషంగా ఆకట్టుకునేలా కనిపిస్తోంది. శుక్రవారం మొదటి రోజుగా ఇక్కడ వీధి నందు ఉత్సవ వేడుకలను జరిపించేందుకై కార్యక్రమంలో ప్రారంభించినట్లుగా నిర్వాహక ఆధ్వర్యం వారు తెలియపరచడం జరిగింది. ఇందులో భాగంగానే భారీ ఎత్తున విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే ఒక పెళ్లి వేడుకను తలపించే రీతిగా ఇక్కడి రోడ్డు మార్గంపై అమర్చిన విద్యుత్ లైటింగ్ మెరుపులు కాంతులు అందర్నీ ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ప్రసాద్, స్వామి, నాగూర్, చిన్నారి పలువురు యువకులు పాల్గొనట్లుగా తెలియజేశారు.

# యానం-ద్రాక్షారామ రహదారిలో చెరువును తలపిస్తున్న రోడ్డు నిద్రమత్తులో అధికారులు.



యానం(అఖండ భూమి)యానాం ద్రాక్షా రోడ్డులో చెరువును తలపిస్తున్న రోడ్లు పట్టించుకోని అధికారులు ఇది రోడ్డా లేక చేరువా చెప్పండి అధికారులరా ప్రజల ఇబ్బందులను ఏమాత్రం పట్టించుకోకుండా నిద్రమత్తులో తేలుతున్నారా? అధికారులారా ప్రజలు వాహనదారులు బాటచారులు ఇబ్బందులను ఏమాత్రం పట్టించుకోకుండా సమస్యల పట్ల అవగాహన లేని అధికారులందరూ విధులు నిర్వహిస్తున్నారని అలాంటి వారిపై తగు చర్యలు తీసుకుని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతారని వాహనదారులు-పాదచారులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్లు చెరువులను తలపిస్తున్నాయని ఇక్కడ వాగులు వంకలు ఏమీ లేవు కానీ వర్షపు నీరు మాత్రం చెరువుల్లా పొర్లుతున్నాయని దానికి కారణం అధికారుల నిర్లక్ష్యమేనని దీన్ని బట్టి తెలుస్తుందని బాటసారులు- వాహనదారులు వాపోయారు.యానాం ద్రాక్షారామం రహదారిలో వర్షం నీరు రహదారిపై చేరి చెరువులను తలపించే విధంగా యూనియన్ బ్యాంక్ వద్ద నీరు పోవడానికి మార్గం లేక రోడ్డుపై సుమారు 4 అడుగుల ఎత్తులో నీరు చేరిందని వాహనదారులు అతి కష్టం మీద ప్రయాణాలు సాగించారని వర్షపు నీరు పోవడానికి మార్గం లేక రోడ్లపైకి వచ్చి చేరుతోందని రోడ్డు చెరువును తలపిస్తోందని యానాం-ద్రాక్షారామం-అమలాపురం ప్రధాన రోడ్డు కావడంతో ఎక్కువగా వాహనాలు తిరుగుతుంటాయని సుమారు నాలుగు కిలోమీటర్ల రహదారి అధ్వానంగా ఉందని రోడ్డంతా జలమయమైందని వాహనదారులు-పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రోడ్డు-కాలువలు పనులు పూర్తి చేయకుండా అధికారులు వదిలేసారని ఎక్కడి నీరు అక్కడే నిల్వ చేరుతోందని వాహనదారులు-పాదచారులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆన్లైన్ పొల్యూషన్ సర్టిఫికెట్ మాత్రమే చెల్లుబాటు. డి.టి.వో అశోక్ ప్రతాప్ రావు.




అమలాపురం(అఖండభూమి) మోటార్ వాహనాలకు ఆన్లైన్ ద్వారా ఆదరైస్డ్ పొల్యూషన్ సెంటర్ జారీ చేసిన పొల్యూషన్ సర్టిఫికెట్లు మాత్రమే చెల్లుబాటు అవుతాయని ఇతర మేన్యువల్ పొల్యూషన్ సర్టిఫికెట్లు చెల్లుబాటు కాదని అమలాపురం డిటివో డి అశోక్ ప్రతాప్ రావు స్పష్టం చేశారు. కొంతమంది ఇంకా మేన్యూ వల్ సర్టిఫికెట్లు తో మోటార్ వాహన దారులను మోసం చేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిం దని అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారిపై క్రిమినల్ కేసులు పెడ తామని అశోక్ ప్రతాప్ రావు హెచ్చరించారు.మోటారు వాహనదారులు వాస్తవాలు గ్రహించి ఆన్లైన్ ద్వారా తమ మోటార్ వాహనాల పొల్యూష న్ సర్టిఫికెట్లు పొందాలని మాన్యువల్ సర్టిఫికెట్లు తో మోసం చేసే వారి మాయమాట లు నమ్మవద్దని డిటివో హెచ్చరించారు.పక్కా ఆన్లైన్ పొల్యూ షన్ సెంటర్లోనే సర్టిఫికేట్ లు పొంది నిర్దిష్టంగా తమ రిజిస్ట్రే షన్లు చేయించుకోవాలన్నారు. పొల్యూషన్ సర్టిఫికెట్స్ ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ఆన్లైన్ పొందకుంటే భవిశ్యత్తు లో ప్రమాదవసాత్తు జరిగే ఎలాంటి క్లైము లు చెల్లవని. దానివల్ల ఆయా కుటుంబాలు నష్టపోతాయని అశోక్ ప్రతాప్ రావు పేర్కొన్నారు అందరూ వాస్తవాలు గ్రహించి ఆన్లైన్ పొల్యూషన్ సర్టిఫికెట్లు పొంది జాగ్రత్త పడాలని కోరారు. మాన్యూవల్ పొల్యూషన్ సర్టిఫికెట్లు తో మోసం చేసే వారి సమాచారం ఇస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డిటివో అశోక్ ప్రతాప్ రావు తెలిపారు.

# ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో సోలార్ ప్లాంట్ నిర్మాణాన్ని తలపెడితే కలెక్టర్ కార్యాలయాన్ని దిగ్బంధనం చేస్తాం. రైతు సంఘాల హెచ్చరిక

ఓర్వకల్ రూరల్ (అఖండ భూమి) : ఉయ్యాలవాడ రైతులు గ్రామస్తుల ఆధ్వర్యంలో కలెక్టర్ మరియు తాసిల్దార్ కార్యాలయాల ముందు నిరసన రైతు సంఘాల మద్దతు డిఆర్ఓ మరియు తాసిల్దార్ గారికి వినతి ఈరోజు ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో సోలార్ పరిశ్రమ వద్దే వద్దు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కలెక్టర్ మరియు తాసిల్దార్ కార్యాలయం ముందు రైతులు గ్రామస్తుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాలు మద్దతు తెలియజేశారు ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య జిల్లా కార్యదర్శి జగన్నాథం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న రైతు సంఘం నాయకులు ఏ రమేష్ మధుసూదన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ ఉయ్యాలవాడ గ్రామంలో సోలార్ ప్లాంట్ నిర్మాణం చేపడుతామని గత క్యాబినెట్ తీర్మానం చేయడంతో రైతులు తీవ్ర ఆందోళన చెంది వివిధ రూపాలలో రైతులు ఆందోళన చేశారని మొత్తం గ్రామమంతా ముక్తకంఠంతో గ్రామపంచాయతీ తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపారని అన్నారు అంతటితో ఎలక్షన్ కోడ్ రావడంతో ఆందోళన ఆగిందన ఆగిందని ప్రతిపక్షంలో ఉండే తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామానికి వచ్చిన సందర్భంగా మా గ్రామంలో సోలార్ పరిశ్రమ మాకు వద్దంటూ వినతులు కూడా ఇచ్చారని ఆ సందర్భంగా మేము అధికారంలోకి వస్తే సోలార్ ప్లాంట్ ను రానివ్వకుండా అడ్డుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు కానీ ఇప్పుడు నూతనంగా ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం మళ్లీ ఈ మధ్యకాలంలోనే మళ్లీ అధికారులు ఊర్లో సర్వే చేయడం కోసం రావడంతో రైతులు ప్రజలు తీవ్రమైన ఆందోళన చెందారని ఆవేదన వ్యక్తం చేశారు ఆ సందర్భంగా అధికారులను ముక్తకంఠంతో వెనక్కు పంపించారని అన్నారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆలోచన చేసి ఆ ప్రాంతంలో ఉన్న రైతులతో గ్రామసభ జరిపి రైతుల ఆమోదం లేకుండా భూములను తీసుకోవద్దని డిమాండ్ చేశారు ఆభూములలో వందలాది మంది రైతులు మామిడి తోటలు పూల తోటలు వివిధ రకాల పంటలు వేసుకుంటూ జీవనం పొందుతున్నారని అదేవిధంగా మామిడికి పేరెన్నిక గల ప్రాంతమని తెలిపారు రైతుల భూములలో అన్నింటికీ బోరు బావులు ఉన్నాయని మంచి పంటలు పండిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే డి ఆర్ డి ఓ (రక్షణ పరిశోధన కేంద్రం) పేరుతో ఆ గ్రామంలో ప్రభుత్వ ప్రైవేటు భూములు పోవడం వలన పశువులకు మేత లేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని మళ్లీ ఇప్పుడు సోలార్ ప్లాంట్ తో ఉన్న భూములు తీసుకుంటే అక్కడ పశువులకు, గొర్లకు మేత లేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు దీనివల్ల ఊరంతా ఖాళీ చేసి సుదూర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు కాబట్టి రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్నటువంటి కూటమి ప్రభుత్వం పునరా ఆలోచన చేసి క్యాబినెట్ తీర్మానాన్ని వెనక్కి తీసుకొని సోలార్ ప్లాంటును రద్దుచేసి రైతుల పొలాలను మరియు పశువులు గొర్ల కాపర్ల జీవనాన్ని దెబ్బతీయవద్దని పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేశారు . ఇటువంటి ప్రజా వ్యతిరేకమైన నిర్ణయాలను ప్రభుత్వాలు చేసినప్పుడు రైతులు ప్రజలు రాజకీయాలతో సంబంధం లేకుండా అందరూ ఐక్యమై తిప్పి కొట్టాలని 20 రోజులలో లోపల పత్రిక ప్రకటనలో సోలార్ పరిశ్రమను నిర్మాణాన్ని విరమించుకుంటున్నామని తెలుపకపోతే ఆందోళనను ఉధృతం చేస్తాం కలెక్టర్ కార్యాలయాన్ని దిగ్బంధనం చేస్తారు నేషనల్ కూడా దిగ్బంధనం చేస్తామని ఈ సందర్భంగా జరిగే పరిణామాలకు ప్రభుత్వము బాధ్యత వహించాలని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మహబూబ్ బాషా, రామకృష్ణ, సుబ్బరాయుడు, హుస్సేన్, వెంకటరమణ, తిరుపతయ్య, శ్రీరాములు, వేణుగోపాల్, బ్రహ్మాచారి, సరస్వతి, మధు, శ్రీనివాసులు మరియు వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితుల కు విరాళం...

## కలెక్టర్‌ను కలిసి చెక్కు అందించిన... జర్నలిస్ట్ ఎమ్.ఎన్.వి ప్రసాద్.



అమలాపురం(అఖండభూమి) విజయవాడ వరద బాధితుల సహాయార్థం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆంధ్రప్రభ బ్యూరో ఇంచార్జ్ మండేల నాగ వెంకట ప్రసాద్ (బాబి)50వేల రూపాయలు విరాళామందించారు శుక్రవారం ఉదయం అమలాపురం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ను కలిసి చెక్కును అందించారు.కలెక్టర్ జర్నలిస్ట్ బాబి ను అభినందిం చారు.

# నర్సరీ రైతుల రుణాల మంజూరులో నిబంధనలు సులభతరం చేయాలి.

## యూ బి ఐ జనరల్ మేనేజర్ కు విన్నవించిన ఇండియన్ నర్సరీ మెన్ అసోసియేషన్ గవర్నమెంట్ కౌన్సిల్ మాజీ సభ్యులు మార్గాని సత్యనారాయణ.



కడియం (అఖండ భూమి):నర్సరీ రైతులకు అందిస్తున్న రుణాలపై నిబంధనలు సులభతరం చేయాలని యునియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(యూ బీ ఐ) అత్యున్నత అధికారి, జనరల్ మేనేజర్(ముంబై) కామేశ్వరరావు కు ఇండియన్ నర్సరీ మెన్ అసోసియేషన్ గవర్నమెంట్ కౌన్సిల్ మాజీ సభ్యులు మార్గాని సత్యనారాయణ విన్నవించారు. శుక్రవారం రాజమహేంద్రవరం యు బి ఐ ప్రాంతీయ కార్యాలయానికి విచ్చేసిన కామేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన మార్గాన్ని నర్సరీ రైతుల సమస్యలను వివరించారు.

నర్సరీ రంగంలో దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన కడియం నర్సరీల అభివృద్ధికి నాటి ఆంధ్రాబ్యాంక్ నేటి కడియం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ సేవలు మరవలేవని, ఈ శాఖకు దీటుగా మరే ఏ బ్యాంకింగ్ సంస్థ నర్సరీ రైతులకు రుణాలు అందివ్వలేదని తెలిపారు. అత్యధిక రైతులకు రుణ సదుపాయం కల్పిస్తున్న కడియం శాఖలో కొన్ని నిబంధనలు సులభతరం చేయాల్సిన అవసరం ఉందని మార్గాన్ని పేర్కొన్నారు. ప్రోసెస్సింగ్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు తగ్గించాలని, నామ మాత్రంగా ఛార్జీలు ఉండేలా చూడాలని అలానే వడ్డీలపై భారాన్ని కూడా తగ్గించడంతోపాటు రుణాలపై వడ్డీని మాత్రమే చెల్లించి సాలీన రెన్యువల్ చేసుకునే విధానం అమలు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జిఎం కామేశ్వరరావు నర్సరీ రైతుల సమస్యలను పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. జిఎం కామేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో కడియం యూ బీ ఐ బ్రాంచ్ మేనేజర్ సుభాష్ కూడా ఉన్నారు.

# అత్యాచారం, హత్యాయత్నం చేసిన వ్యక్తిని ఉరి తీయాలి





బెల్లంపల్లి సెప్టెంబర్ 06(అఖండ భూమి):తాండూరు మండలంలో న్యాయం కోసం ఆదివాసీలు కదం తొక్కారు. అత్యాచారం,హత్యాయత్నం చేసిన వ్యక్తిని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి ఉరితీయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తాండూరు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు.అనంతరం తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ కు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ అంజన్ కుమార్ కు వినతి పత్రాలు అందజేశారు.ఆదివాసిలు మాట్లాడుతూ...గత నెల 31వ తేదీన ఒక ఆదివాసి మహిళ రాఖీ కట్టడానికి ఆటోలో జైనూర్ సమీపంలోని ఒక గూడెంకు ఆటోలో వెళ్లగా ఆటో డ్రైవర్ నిర్మానుష ప్రదేశానికి తీసుకువెళ్లి అత్యాచారం చేసి అనంతరం హత్య చేయడానికి ప్రయత్నించి చనిపోయింది అనుకోని అక్కడ నుంచి వెళ్ళిపోయాడు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ ఉన్న మహిళను ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వాస్తవం ఒకలా ఉంటే ట్విట్టర్ లో సోషల్ మీడియాలో ఆదివాసులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకనైనా ప్రజలు సంఘంలో జరుగుతున్న విషయాలను గ్రహించి జాగ్రత్తగా ఉండాలని మనం ఏం చేస్తున్నాం ఎంత సంపాదిస్తున్నాం అనేది కాకుండా మహిళలకు, విద్యార్థులకు మనకు తెలిసిన విషయాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మండిగ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి సమ్మయ్య, మాజీ కోల వార్ సేవా సంఘం అధ్యక్షులు బోగారపు సంతోష్,మాజీ సర్పంచ్ మణికుమార్,చిలకయ్య, ఊరడి మహేష్,తదితరులు పాల్గొన్నారు...

# గౌతమీ జూనియర్ కళాశాల నందు ఘనంగా స్వాగత వేడుకలులి




యర్రగొండపాలెం అఖండ భూమి. స్థానికంగా ఉన్నటు వంటి గౌతమీ జూనియర్ కళాశాల నందు సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగత వేడుకలు ప్రిన్సిపాల్ గుంటక త్రిపుర రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిదులుగా శ్రీ గౌతమీ విద్యాసంస్థల అధినేత కనుమర్ల గుండా రెడ్డి , యర్రగొండపాలెం సబ్ ఇన్స్పెక్టర్ చౌదయ్య గారుహాజరయ్యారు శ్రీ కనుమర్ల గుండా రెడ్డి మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ చదివే సమయంలో నిర్ణిత లక్ష్యాన్ని ఏర్పరుచుకుని ఆ లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా కృషి చేయాలి అని వివరించారు. ఈ ప్రాంతంలో కళాశాలను ఏర్పాటు చేసి ఇక్కడి విద్యార్థులకు కార్పొరేటు స్థాయి విద్యను అందిస్తూ రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించే దిశగా విద్యను అందిస్తున్నాము. సబ్ ఇన్స్పెక్టర్ చౌదయ్య మాట్లాడుతూ విద్యార్థులు గంజాయికి మత్తు పదార్థాలు బానిస కాకుండా విద్యపైన ఎక్కువ శ్రద్ధ వహించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని చూచించారు ఇంటర్ ఫలితాలలో స్టేట్ నాల్గవ ర్యాంక్ సాధించి విద్యార్థికి, మెరిట్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. గౌతమీ డిగ్రీ ప్రిన్సిపాల్ రవి బాబు, గౌతమీ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు, కళాశాల బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మద్యంపై యుద్ధం ప్రకటించిన గంగన్నగూడ గ్రామ యువత




సెప్టెంబర్ 06 అఖండ భూమి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పంచాయతీ కార్యదర్శితో కలిసి బెల్ట్ షాపు నిర్వాహకులకు నోటీసులు

గ్రామంలో మద్యం అమ్మితే 50,000 జరిమానా రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం గంగన్నగూడ యువత మద్యంపై పెద్ద ఎత్తున యుద్ధానికి సిద్ధమయింది. గ్రామంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాల వల్ల గ్రామస్తులు పనులు మానుకొని మద్యానికి బానిసై కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్న సందర్భంగా ఈరోజు గ్రామంలోని యువకులందరూ సమావేశమై గ్రామంలో మద్యం మహమ్మారిని తరిమికొట్టాలని తీర్మానించారు. గ్రామపంచాయతీ కార్యదర్శితో కలిసి గ్రామంలో ఉన్న బెల్టు షాపు యజమానులకు నోటీసులు అందజేశారు, గ్రామంలో మద్యం అమ్మకాలు జరిపినట్లైతే 50,000 జరిమానా విధించాలని, మొండికేసి మద్యం అమ్మకాలు జరిపితే షాపులు ధ్వంసం చేస్తామని షాపు యజమానులకు హెచ్చరిక జారీ చేశారు.

# ప్లేసెమెంట్ అవకాశాలు అందిపుచ్చుకోవాలి

## జ్ఞాన భారతి కార్యదర్శి, సీఈవో జోహార్ ఖాన్



అఖండభూమి,ఇచ్చాపురం : ఇంటర్మీడియట్ స్థాయిలోనే విద్యార్థులు లక్ష్యాలపై స్పష్టమైన అవగాహనతో ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని జ్ఞాన భారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి, సీఈవో విద్యార్థులకు సూచించారు . పాఠశాలలో 12వ తరగతి విద్యార్థులు 11వ తరగతి విద్యార్థులకు స్వాగతం పలుకుతూ శుక్రవారం ఏర్పాటుచేసిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే స్థాయిలో నాణ్యమైన విద్యను జ్ఞాన భారతి పాఠశాలలో అందిస్తున్నామని అన్నారు. 12వ తరగతి పూర్తయిన తర్వాత ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలో ప్లేస్మెంట్స్ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు సమాసా నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఇందు భూషణ్ పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు సయ్యదా సుల్తానా ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సంస్కృతి కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రమోద్ కుమార్, ఇంచార్జ్ రమ్య కుమారి, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయాల సముదాయము కామారెడ్డి జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 (అఖండ భూమి): కార్యాలయాల మా రెడ్డి జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో సముదాయాము చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మరియు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సమీక్షించారు. వినాయక చవితిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము కామారెడ్డి జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మరియు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయపు ఉద్యోగులకు మట్టి గణపతులను పంపిణీ చేయడం జరిగినది.. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఉద్యోగులకు మరియు జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ వినాయక చవితి పండుగను జిల్లాలోని ప్రజలందరు వారి కుటుంబ సభ్యులతో భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఎంహెచ్ఓ చంద్రశేఖర్.జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రాజేశ్వర్. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి మరియు వారి కార్యవర్గ సభ్యులు. టీజీవో జిల్లా కార్యదర్శి సాయి రెడ్డి మరియు వారి కార్యవర్గ సభ్యులు. జనహిత గణేష్ మండలి కార్యవర్గ సభ్యులు మరియు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయపు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షాద్ నగర్ రోడ్లన్నీ బిజీ



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం (అఖండభూమి,06 ) వినాయక చవితి ని పురస్కరించుకుని షాద్ నగర్ భక్తులు గణనాధుని పూజకు కావలసిన పూలు పండ్లు ఆకులు కొనుగోలు చేసేందుకు రోడ్లపైకి రాగా షాద్ నగర్ రోడ్లన్నీ బిజీగా ఉన్నాయి. ఒక వైపు తమ గ్రామాలలో తమ వీధులలో పెద్ద పెద్ద గణనాధులను ఏర్పాటు చేసేందుకు గ్రామాల నుండి వచ్చిన యువత, పట్టణ వీధుల్లో పెద్ద వినాయకుని ఏర్పాటు చేసుకునేందుకు భక్తులు ఒకే సారి రావడంతో రోడ్లపై నడిచేందుకు కూడా ఇబ్బందులు పడేంతే జనాలు మెయిన్ రోడ్, గంజ్ మరియు ఇతర ప్రదేశాల్లో నిండుగా రోడ్లన్నీ కిటకిట లాడుతున్నాయి